# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఏప్రిల్ 3, 2024

Smart Edition

4 PM


# ఫోన్ ట్యాపింగ్‌లో అందరూ బయటకు వస్తారు

**హైదరాబాద్, ఏప్రిల్ 3:** ఫోన్ ట్యాపింగ్ అంశం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఫోట్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా ఈ అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్‌లో అందరూ బయటకి వస్తారన్నారు. అందరి ఫోన్‌లు ట్యాప్ చేశారని.. విచారణలో అన్నీ బయటకు వస్తాయని తెలిపారు. కేటీఆర్ నోటీసులు ఇచ్చుకుంటే ఇచ్చుకో అని అన్నారు. తాము పద్ధతి ప్రకారం పనిచేస్తామన్నారు. మిషన్ భగీరథ తప్పుడు స్కీం అని వ్యాఖ్యలు చేశారు. తాము తెచ్చిన వాటర్ మేకానిజం కంటిన్యూ చేయొద్దని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తప్పు అని అన్నారు.

**తమ ప్రభుత్వం గురించి కేటీఆర్ రైతులను అడిగితే తెలుస్తుందని.. తాము ఏం చేస్తామో సంవత్సరంలో చేసి చూపిస్తామన్నారు. రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్‌లో రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి రైతును మోసం చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో నాటి సీఎం, వ్యవసాయ మంత్రికి రైతుల కోసం ఎన్ని విజ్ఞాపనలు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వర్షాలుపడలేదని.. కాంగ్రెస్ పాలనలో కరువు వచ్చిందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసం బీఆర్ఎస్ హడావిడి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు చేశారు.**





## మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే యెన్నంకి లీగల్ నోటీసులు



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖతోపాటు మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువునష్టం దావా వేశారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని, లేకుంటే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖతోపాటు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డికి కేటీఆర్ నోటీసులు పంపించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై మొదలైన జ్యుడీషియల్ ఎంక్వైరీ..



**హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడీషియల్ ఎంక్వైరీ ప్రారంభమైంది. సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో స్పెషల్ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇరిగేషన్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ అధికారుల బృందం నిన్న ఘోష్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యింది. ప్రభుత్వం కమిషన్ ఏర్పాటుకు విడుదల చేసిన గెజిట్ ప్రతులను ఘోష్‌కు రాహుల్ బొజ్జ అందించారు. 9 అంశాలతో వివరాలు ఇవ్వాలని ప్రభుత్వానికి ఘోష్ మిషన్ లేఖ రాసింది. జూన్ చివరివారం నాటికి విచారణ పూర్తి చేయాలని ఘోష్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. వచ్చే వారంలో ఘోష్ కమిషన్ బృందం హైదరాబాద్‌కు రానుంది.**

కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణ లోపాలు, అవకతవకలపై విచారణ జరిపి, బాధ్యులను గుర్తించాలని జ్యుడీషియల్ విచారణ కమిటీని కోరేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. ఈ మేరకు మంగళవారం కోల్‌కతాలో కమిటీ చైర్మన్ అయిన జస్టిస్ పినాకి చంద్రఘోషను నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా నేతృత్వంలోని అధికారుల బృందం కలవనుంది. ఇప్పటికే రాహుల్‌బొజ్జాతో పాటు ఈఎన్‌సీ (ఓఅండ్ఎం) బి.నాగేంద్రరావు, డిప్యూటీ ఈఎన్‌సీ (పీఅండ్ఎం) కె.శ్రీనివాస్ కోల్‌కతాకు చేరుకున్నారు. మంగళవారం అపాయింట్‌మెంట్ ఉండటంతో ఆయన్ను కలిసి, టీవోఆర్ అందించి, కేసును వివరించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి బూర్గుల రామకృష్ణారావు భవన్ (బీఆర్‌కేఆర్)లో విచారణ కమిటీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. మొత్తం ఏడు అంశాల ఆధారంగా విచారణ జరిపి, దోషులెవరో గుర్తించి, జూన్ 30లోపు నివేదిక అందించాలని ఘోష్‌ను అధికారులు కోరనున్నారు.

2

## తప్పుదోవపట్టించిన సీఐ, ఎస్ఐ సస్పెండ్




**హైదరాబాద్ సిటీ:** లాలాగూడ ఇన్‌స్పెక్టర్ పద్మ, అంబర్‌పేట ఎస్ఐ అశోక్‌లను హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సస్పెండ్ చేశారు. రోడ్డు ప్రమాదం కేసులో సరైన విచారణ చేయకుండా నిర్లక్ష్యం వహించి ఉన్నతాధికారులను తప్పుదోవపట్టించినందుకు లాలాగూడ ఇన్‌స్పెక్టర్ పద్మను, చైన్‌స్నాచింగ్ కేసులో బాధితులకు న్యాయం చేయకుండా వేధించినందుకు అంబర్‌పేట ఎస్ఐ అశోక్‌ను సీపీ సస్పెండ్ చేసినట్లు తెలిసింది

## కాంగ్రెస్ - బీఆర్ఎస్‌ది టామ్ అండ్ జెర్రీ కొట్లాట



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు టామ్ అండ్ జర్రీలా నాటకీయంగా కొట్లాడుతున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఈ విధంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోదీ 10 ఏండ్ల పాలన అభివృద్ధిపై చర్చ లేకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, ధరణి, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ లాంటి పతాక శీర్షికలో వచ్చేలా రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 2014 నుంచి 2023 వరకు ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నాయకులు ఫోన్స్ ట్యాప్ చేయడం రిటైర్ పోలీస్ అధికారి చేసినవన్నారు. 2018, 2019 జరిగిన ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బయటకు వస్తున్నాయన్నారు.

2



## ఈ భూమి ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటుంది

### మాజీ మంత్రి హరీశ్ రావు

*యాదాద్రి భువనగిరి :* కాంగ్రెస్ అంటేనే లీకు, ఫేక్ న్యూస్‌లు. పాలన గాలికొదిలేసి అక్రమ కేసులతో కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. బుధవారం భువనగిరిలో( బీఆర్ఎస్ పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండమని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొంద పెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కేసీఆర్ బయటికి రాగానే రాష్ట్రంలో కాల్వల్లో నీళ్లు పారుతున్నాయని తెలిపారు. ఎన్నికల కోడ్ సాకుతో హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని మాట తప్పిందని ఆరోపించారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తాం అని మోసం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదన్నారు. కార్యకర్తలు కాంగ్రెస్ మోసాలను గ్రామాల్లో విడమర్చి చెప్పాలన్నారు. కొంత మంది స్వార్థపరులు పార్టీని వీడి పోతున్నారు. వాళ్లను ప్రజలు నమ్మడం లేదన్నారు.

**క్యామ మల్లేష్ గెలుపు ఖాయం..**

క్యామ మల్లేష్ మాస్ లీడర్. భువనగిరిలో తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్వయానా రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి పార్టీ నుంచి సస్పెండ్ అయిన వ్యక్తి భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అని ఎద్దేశా చేశారు. అసెంబ్లీలో కోట్లాడాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలువాల్సిన అవసరం ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనేనని స్పష్టం చేశారు. కొంత మంది పార్టీ వీడి పోతే నష్టమేమి లేదన్నారు. పార్టీ వదిలి పోయిన వారు కాళ్లు పట్టుకొని బ్రతిమిలాడినా మళ్లీ వారిని పార్టీలో చేర్చుకోమన్నారు. ఈ భూమి ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటుందని, కార్యకర్తలు అంతా ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు.

## కవిత అడిగిన పుస్తకాల జాబితా

**చూసి లాయర్లు, బీజేపీ నేతల ఆశ్చర్యం..**




**న్యూఢిల్లీ:** లిక్కర్ కుంభకోణం కేసు లో అరెస్టు అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రస్తుతం తీహాడ్ జైల్లో ఉన్నారు. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న తనకు జైల్లో కొన్ని సౌకర్యాలు కల్పించాలని కవిత సీబీఐ ప్రత్యేక కోర్టును కోరారు. వాటితో పాటు ఖాళీ సమయంలో చదువుకోడానికి కొన్ని పుస్తకాలు కూడా కావాలని అడిగారు. కవిత అడిగిన పుస్తకాల జాబితాను చూసి న్యాయవాదులు , బీజేపీ నేతలు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



## కేసీఆర్ అంటే నీళ్లు.. కాంగ్రెస్ అంటే కన్నీళ్లు..: కేటీఆర్

02



## భానుడి భగభగలు..

హైదరాబాద్ సిటీ: ఎండలు మండుతున్నాయి. గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో 41-42 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండడంతో వడగాల్పుల ప్రభావం అధికంగా కనిపిస్తోంది. జనసంచారం తగ్గి రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. మంగళవారం అత్యధికంగా మూసాపేట- 41.9, ఖైరతాబాద్, చందానగర్- 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# కాంగ్రెస్ - బీఆర్ఎస్‌ది టామ్ అండ్ జెర్రీ కొట్లాట



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు టామ్ అండ్ జర్రీలా నాటకీయంగా కొట్లాడుతున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఈ విధంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోదీ 10 ఏండ్ల పాలన అభివృద్ధిపై చర్చ లేకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, ధరణి, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ లాంటి పతాక శీర్షికలో వచ్చేలా రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 2014 నుంచి 2023 వరకు ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నాయకులు ఫోన్స్ ట్యాప్ చేయడం రిటైర్ పోలీస్ అధికారి చేసినవన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశం ఇది అని పేర్కొన్నారు. 2018, 2019 జరిగిన ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బయటకు వస్తున్నాయన్నారు. ఈ వార్తలు బయటకు వస్తుంటే దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయన్నారు. అధికార పార్టీకి చెందిన డబ్బులను పోలీసు వాహనాలలో సరఫరా చేసినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే దీనిని సీబీఐ దర్యాప్తుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టే వెంటనే సిబిఐ దర్యాప్తుకు ఇవ్వాలన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే అంశం కావున కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై గవర్నర్‌ను కలిసి జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. ఆశ్చర్యకరమైన, జుగుప్సకరమైన వార్తలు బయటకు వస్తున్నాయన్నారు. కేటీఆర్.. హిందుగాలు బొందుగాలు అన్నదానికి కరీంనగర్ ప్రజలు మొన్న తీర్పు చెప్పారన్నారు. జై శ్రీరామ్ అనడం ఎవరి నమ్మకం వారిది.. జై శ్రీరామ్ అనడం తప్పని చెప్పండి అప్పుడు ప్రజలు చూసుకుంటారని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై మొదలైన

# జ్యుడీషియల్ ఎంక్వైరీ..

### ఆ ఏడు అంశాలేంటంటే...

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంతో పాటు ప్లానింగ్, డిజైనింగ్‌లో లోపాలు, అవకతవకలు, నిర్లక్ష్యంపై విచారణ చేపట్టాల్లి

కాంట్రాక్టర్లకు పని అప్పగింత, పనుల అమలు తీరు, అవకతవకలు, ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా కాంట్రాక్టర్లకు పనుల అప్పగింతకు కారకులను గుర్తించాలి

3 బ్యారేజీల్లో ఆపరేషన్ మెయింటెన్స్‌లో నిర్లక్ష్యానికి బాధ్యులైన వారితో పాటు బ్యారేజీలు దెబ్బతినడానికి గల కారణాలను తేల్చాలి

క్వాలిటీ కంట్రోల్, పర్యవేక్షణ కోణంలో నిర్లక్ష్యం, కాంట్రాక్టర్లు/ఏజెన్సీలు, శాఖలోని అధికారుల తప్పిదాలపై విచారణ జరపాలి

నిబంధనలకు విరుద్ధంగా పనులు పూర్తి చేయడానికి పొడిగింపులు (ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్-ఈవోటీ), పనులు పూర్తయినట్లు కాంట్రాక్టర్లకు సర్టిఫికెట్లు ఇవ్వడం, గడువు కన్నా ముందే బ్యాంకు గ్యారెంటీలను విడుదల చేయడం, కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించడం వంటి అంశాల్లో బాధ్యులైన అధికారులను గుర్తించాలి

కోరిన అన్ని అంశాల్లో బాధ్యులను గుర్తించడం, దానివల్ల ఖజానాపై పడిన ఆర్థిక భారం, ఆర్థిక నష్టాలు, ఏజెన్సీల పాత్రను నిగ్గుతేల్చాలి

ఇంకా ఇతర ఏమైనా అంశాలు ప్రభుత్వం సిఫారసు చేస్తే.. వాటిపై విచారణ చేయాలి..

## హుండీలో ఇరుక్కుపోయిన చెయ్యి




**కామారెడ్డి:** పనిచేస్తున్న గుడిలోనే దొంగతనం చేయాలనుకున్నాడో వ్యక్తి. అయితే హుండీలో చెయ్యి ఇరుక్కుపోవడంతో దొరికిపోయిన ఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలో జరిగింది. మండలంలోని రామేశ్వరపల్లిలో ఉన్న మాసుపల్లి పోచమ్మ ఆలయంలో సురేశ్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో హుండీలో ఉన్న డబ్బును ఎత్తుకెళ్లాలని దురాలోచన చేశాడు. ఇంకేముంది మంగళవారం రాత్రి ఆలయంలోకి ప్రవేశించాడు. హుండీ పైభాగాన్ని ధ్వంసం చేసి అందులోనుంచి డబ్బును బయటకు తీయడానికి ప్రయత్నించాడు. అయితే చెయ్యి అందులో ఇరుక్కుపోవడంతో తీయడానికి శ్రమించాడు. ఎంతకూ అది బయటకు రాకపోవడంతో అలాగే ఉండిపోయాడు. ఉదయం అతడిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కట్టర్ సహాయంతో హుండీని కత్తిరించి చెయ్యిని బయటకు తీశారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు.

## 108 వాహనంలో ప్రసవం.. తల్లి, బిడ్డ క్షేమం



పెద్దపల్లి : పురిటినొప్పులతో ఉన్న గర్భిణిని దవాఖానకు తరలిస్తుండగా 108 వాహనంలోనే ప్రసవించింది. 108 సిబ్బంది ఆమెకు ప్రసవం చేసి..తల్లి, బిడ్డను కాపాడారు. ఈ సంఘటన పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ధర్మారం మండలం శాయంపేట గ్రామానికి చెందిన మైస సోనియా(24) పురిటి నొప్పులతో బాధపడుతూ రాత్రి 9గంటలకు మేడారం ప్రభుత్వ దవాఖానలో చేరింది. అక్కడ డెలివరీ కాకపోవడంతో తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. మేడారం నుంచి పెద్దపల్లి జిల్లా మాతా శిశు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో అంబులెన్స్‌లో నొప్పులు అధికమయ్యాయి. వెంటనే 108 సిబ్బంది ఈఆర్సీపీ డాక్టర్ సూచన మేరకు అంబులెన్స్‌లోనే డెలివరీ చేశారు. సోనియా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. వీరిని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు దవాఖానకు తరలించారు. తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. కాగా, 108 సిబ్బందికి సోనియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రేన్ వైర్ తెగిపడి వ్యక్తి మృతి



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. క్రేన్ వైర్ తెగి పూడిక మట్టి మీదపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నర్సింహులపేట మండలం నరసింహపురం బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని పత్ని తండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తండాలోని ఓ వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా క్రేన్ వైరు తాడు తెగి పూడిక మట్టి మీద గుగులోతు రవి (40 ) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. రవి మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## కేసీఆర్ అంటే నీళ్లు.. కాంగ్రెస్ అంటే కన్నీళ్లు..: కేటీఆర్



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తాగునీటి కష్టాలు లేవని.. కేసీఆర్ అంటే నీళ్లు.. కాంగ్రెస్ అంటే కన్నీళ్లు అని.. సాగునీరు లేక పల్లెలు, తాగు నీరు లేక పట్టణాలు తల్లడిల్లుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన హైదరాబాద్‌నలో మీడియాతో మాట్లాడుతూ.. గొంతెండి ప్రజలు గొడవ చేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం గొంతు చించుకుని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కేసీఆర్ జనగామ, నల్గొండ వెళ్లగానే గాయత్రి, నంది పంపు హౌజ్ ఎలా ప్రారంభం అయింది?.. ఇన్నాళ్లు ఆ నీటిని ఎందుకు దాచి పెట్టారు?.. పంటలు ఎండే పరిస్థితి ఎందుకు తెచ్చారు?.. కొట్టుకుపోయిందన్న కాళేశ్వరం నుంచి జల పరవళ్ళు ఎలా తొక్కాయి?.. ఇది కాలంతో వచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని అన్నారు. ఓటు వేయలేదని హైదరాబాద్ ప్రజలపై సీఎం కక్ష కట్టారా? ఎందుకు హైదరాబాద్‌కు మంచి నీరు ఇవ్వడంలేదు?.. ట్యాంకర్‌లు ఎందుకు బుక్ చేసుకునే పరిస్థితి వచ్చింది? అని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఒక్క మార్చిలోనే 2 లక్షల 30 వేల ట్యాంకర్‌లు బుక్ చేసుకున్నారని, ఈ ట్యాంకర్‌లకు బిల్లులు ముఖ్యమంత్రి కడతారా? అని నిలదీశారు. ట్యాంకర్లను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. కొండ పోచమ్మ, మల్లన్న సాగర్ నింపాలన్నారు. పాలన అనుభవం లేదని, నేర్చుకోవాలి అన్న జిజ్ఞాస కూడా లేదని విమర్శించారు. ఎవరు ఆత్మహత్యలు చేసుకుంటారో, ఎక్కడ పంటలు ఎండుతయో మేము చెబితే ఇక ప్రభుత్వం ఎందుకన్నారు. అయినా ఆత్మహత్యలు చేసుకున్న 218 రైతుల వివరాలు పంపిస్తామన్నారు. రేవంత్ రెడ్డి లీక్ వీరుడని.. ఫోన్ ట్యాపింగ్‌పై ఓపెన్‌గా మాట్లాడే దమ్ము లేదా? అని ప్రశ్నించారు. హీరోయిన్‌లను బెదిరించాల్సిన కర్మ తనకు లేదని, తనపై మాట్లాడుతున్న మంత్రికి తలకాయ ఉందో లేదో తెలవదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో అప్పటి అధికారులకు భాధ్యత లేదా? రవిగుప్తా, శివధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి బాధ్యులు కాదా? ఒక్క కేసీఆర్ మాత్రమే బాధ్యుడా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌పై 2004 నుంచి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ పదవులు ఊడటం గ్యారంటీ అని, స్టేషన్ ఘనపూర్, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికలు జరగడం ఖాయమని, పార్టీ మారిన వారిని మూడు మాసాల్లో డిస్ క్వాలీఫై చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు ఈ ఆదివారం వరకు సమయం ఇస్తున్నామని, ఈ లోపు తేల్చకపోతే హైకోర్టుకు వెళతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## క్లైమేట్ సైన్స్ ప్రతినిధులతో మంత్రి తుమ్మల భేటీ



**హైదరాబాద్ :** అమెరికా క్లైమేట్ సైన్స్ కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం భేటీ అయ్యారు. వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో వ్యవసాయ రంగంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సాగులో పురుగు మందులు విధానాలను కంపెనీ ప్రతినిధులు వివరించారు. సంప్రదాయ పద్ధలకు భిన్నంగా శాస్త్రీయ పద్ధతుల్లో సాగు పనులు చేపడితే ఎరువులు, పురుగుల మందుల వ్యయం తప్పి సాగు లాభదాయకమవుతుందని వివరించారు. అనంతరం పునరుత్పాదక వ్యవసాయంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్



**హైదరాబాద్ :** రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టణ ప్రణాళిక విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఓ వ్యక్తికి భవన నిర్మాణ అనుతి కోసం టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ జగన్మోహన్ లంచం డిమాండ్ చేశాడు. దీంతో చేసేదేమి లేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు జగన్మోహన్‌కు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిల్లులు చెల్లించాలని

# రోడ్డెక్కిన పాడి రైతులు..



**నిజామాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతున్నది. తాజాగా గత మూడు నెలల నుంచి పాడి రైతులకు విజయ డెయిరీ చెల్లించడం లేదంటూ నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రంలో బోధన్ -బాన్సువాడ రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుబంధంగా నడుస్తున్న విజయ డెయిరీ గతంలో ఎప్పుడు బిల్లులు చెల్లింపు విషయంలో ఇంత జాప్యం జరగలేదన్నారు. సకాలంలో డబ్బులు అందాయని రైతులు గుర్తు చేశారు. నెలనెలా డబ్బులు చెల్లించకపోవడంతో ఈఎంఐలు కట్టుకోవడానికి పాడి బర్ల పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. బిల్లులు చెల్లించేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల ఆందోళనతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## బిలియనీర్ల జాబితాలో

# రేణుకా జగిత్యాని..

### ఇంతకీ ఆమె ఎవరు?



**ముంబై:** కొత్త బిలియనీర్ల జాబితాను ఫోర్బ్స్ రిలీజ్ చేసింది. దాంట్లో ఇండియా నుంచి 25 మంది ఆ లిస్టులో యాడ్ అయ్యారు. ఆ జాబితాలో రేణుకా జగిత్యాని( ఉన్నారు. ఆమె ల్యాండ్‌మార్క్ గ్రూపు సీఈవో. ఆమె సంపద 4.8 బిలియన్ల డాలర్లు. ల్యాండ్‌మార్క్ గ్రూపు ను రేణుక భర్త మిక్కీ జగిత్యాని స్థాపించారు. ఆయన గత ఏడాది మేలో మరణించారు. ల్యాండ్‌మార్క్ గ్రూపులో సుమారు 50 వేల మంది ఉద్యోగం చేస్తున్నారు. ముంబై యూనివర్సిటీ నుంచి ఆమె ఆర్ట్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేశారు. 2007లో ఆమెకు ఔట్‌స్టాండింగ్ ఏషియన్ బిజినెస్ వుమెన్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కింది. 2012లో గల్ఫ్ బిజినెస్ పరిశ్రమకు ఆమెకు బిజినెస్‌వుమెన్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందజేసింది. 2014లో ఎంత్రప్యూనర్ ఆఫ్ ద వరల్డ్ ఇయర్ అవార్డును గెలుచుకున్నారు. 2017లో వరల్డ్ రిటేల్ కాంగ్రెస్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో ఆమెకు చోటు దక్కింది. ల్యాండ్‌మార్క్ గ్రూపులో రేణుక 1993లో చేరారు. మిడిల్ ఈస్ట్‌లో తమ సంస్థ విస్తరణ కోసం ఆమె తీవ్రంగా శ్రమించారు. భారత ఉపఖండం, పశ్చిమాసియా, ఆఫ్రికాలోనూ రిటేల్ బిజినెస్ విర్తరణకు కృషి చేశారు. రేణుకకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆర్తి, నిషా, రాహుల్. ముగ్గురూ ల్యాండ్‌మార్క్ కంపెనీలో గ్రూపు డైరెక్టర్లుగా చేస్తున్నారు.

## నీటి నిర్వహణపై

# తెలంగాణ సర్కార్ ప్రత్యేక చర్యలు..

### ఐఏఎస్ అధికారుల నియామకం

**హైదరాబాద్, ఏప్రిల్ 3:** రాష్ట్రంలో నీటి నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా వాటర్ మేనేజ్మెంట్‌అవసరాలు, నిర్వహణ కోసం ప్రత్యేక ఐఏఎస్ అధికారులను సర్కార్ నియమించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులను జారీ చేశారు. ఉమ్మడి పది జిల్లాలకు మొత్తం పది మంది ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం నియమించింది. అలాగే రానున్న రెండు నెలల పాటు అధికారులు ఎవరూ సెలవులు పెట్టకూడదంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లాల వారీగా త్రాగునీటి సమస్యలు రాకుండా ఐఏఎస్ అధికారులకు నిర్వహణ బాధ్యతలను సర్కార్ అప్పగించింది.




**ప్రత్యేక ఐఏఎస్ అధికారులు వీరే...**

ఆదిలాబాద్, నిర్మల్ - ప్రశాంత్ జీవన్ పాటిల్
కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల్ - కృష్ణ ఆదిత్య ఐఏఎస్
కరీంనగర్, జగిత్యాల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లకు - ఆర్ వి కర్ణన్
నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట - అనిత రామచంద్రన్
నిజామాబాద్, కామారెడ్డి - శరత్ ఐఏఎస్
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి - విజయేంద్ర ఐఏఎస్
మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్ - శృతి ఓజ
వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ - గోపి ఐఏఎస్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట - భారతి కొలిగేరి నియామకం
ఖమ్మం భద్రాద్రి, కొత్తగూడెం- సురేంద్రమోహన్ ఐఏఎస్ నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నేడు మరో కీలక అరెస్ట్!



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో అధికారులు వేగం పెంచారు. నిన్న అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు కస్టడీ ముగియడంతో చంచల్ గూడ జైలుకు తరలించారు. నేడు రాధా కిషన్ రావు కస్టడీపై నాంపల్లి కోర్టు ఉత్తర్వులు ఇవ్వనుంది. రాధా కిషన్ రావును కస్టడీలోకి తీసుకొని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఎస్ఐబీలో ఓఎస్డీగా పని చేసిన వేణుగోపాల్ రావును నేడు విచారణకు రావాలంటూ దర్యాప్తు బృందం నోటీసులు ఇచ్చింది.

చట్టవిరుద్ధంగా విపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ తద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా వారి కదలికలపై నిఘా పెట్టడం, వారి ఆర్థికమూలాలపై దాడి చేయడం(ఇల్లీగల్ ప్రాక్టీసెస్).. ఎన్నికల్లో గెలుపు కోసం అధికార యంత్రాంగాన్ని వాడుకోవడం, సొంతపార్టీ నేతల నగదు రవాణాకు టాస్క్‌ఫోర్స్ వాహనాలను వినియోగించడం (కరప్ట్ ప్రాక్టీసెస్).. ఎన్నికల్లో ప్రత్యర్థులకు సమానావకాశాలు లేకుండా చేయడం.. 2014 నుంచి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చేసిన నిర్వాకాలివి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు సాక్షాత్తూ కోర్టుకు సమర్పించిన పత్రాల్లో పేర్కొన్న వివరాలు. ఇవన్నీ చేసింది దేనికి? ఎన్నికల్లో గెలవడానికి. అధికారం చేజిక్కించుకోవడానికి. కానీ.. ఇంత చేసినా వచ్చింది 39 సీట్లు. గెలిచినవారిలో ఇద్దరు ఇప్పటికే పార్టీ ఫిరాయించారు. ఒక ఎమ్మెల్యే చనిపోయారు. మిగిలినవి 36 సీట్లు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసులో బయటపడుతున్న వాస్తవాల ఆధారంగా.. ఆయా సీట్లలో ఓడిపోయిన అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయిస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఎన్నికే చెల్లకుండా పోయే అవకాశం ఉందని రాజకీయ, న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## గీతాంజలి



నటి అంజలి తన 50వ సినిమా ప్రతిష్టాత్మకంగా ఉండాలని అనుకున్నారు, అందుకు 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా అవటం తనకి చాలా సంతోషంగా ఉందని చెప్పారు అంజలి. ఈరోజు ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. హర్రర్ కామెడీ గా ఏప్రిల్ 11 న విడుదలవుతోంది. ఈ సినిమా ట్రైలర్ ఈరోజు విడుదలైంది. ఈ చిత్రంలో కథానాయిక అంజలి మాట్లాడుతూ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' ట్రైలర్ చాలా బాగా వచ్చింది. 'నా 50వ సినిమా ఎంతో స్పెషల్ గా ఉండాలని అనుకున్నాను. ఆ కోరిక 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'తో తీరింది', అని చెప్పింది అంజలి. కోన వెంకట్ గారికి థాంక్స్. స్పెషల్ సాంగ్ కూడా చిత్రీకరించాం. త్వరలోనే దాన్ని రిలీజ్ చేస్తాం, అని చెప్పారు అంజలి.